# పాఠశాలలు ప్రారంభానికి దుస్తులు అందించాలి

## - కుట్టు కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్డీఓ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** పాఠశాలలు ప్రారంభానికి దుస్తులు అందించాలని సిద్దిపేట డీఆర్డీఓ జయదేవ్ ఆర్య అన్నారు ఆయన గురువారం బెజ్జంకి మండలంలోని పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బెజ్జంకి మండలంలోని 34 పాఠశాలలో గల విద్యార్థులకు ఒక్కొక్కరికి జత చొప్పున మొత్తం 4372 దుస్తులు అవసరం.

ఈ మేరకు బెజ్జంకి మండలంలో 8 కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలు జూన్ 13న పున ప్రారంభమయ్యే సరికి ప్రతి విద్యార్థికి జత డ్రెస్సులను ఇవ్వాల్సి ఉండగా, నేటి వరకు ఒక డ్రెస్సు కు మాత్రమే బట్ట వచ్చిందని తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభమయ్యే వరకు డ్రెస్సులను పాఠశాలకు అందజేసే బాధ్యత కుట్టు కేంద్రాలదే నని , అందుకే త్వరగా కుట్టాలని వారికి చెప్పటం



బెజ్జంకి లో కుట్టు కేంద్రాలను తనిఖీ చేస్తున్న డీఆర్డీఓ జయదేవ్ ఆర్య

జరిగింది. ఈ తనిఖీ లో ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ అంజయ్య, ఏపీఎం గ్యార నరసయ్య ,సిసి సారయ్య ఉన్నారు.

# దయానంద స్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

## - పాల్గొన్న పలువురు భక్తులు





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి :** ధ్యాననిష్టాశ్రమ వ్యవస్థాపకులు కీ.శే. శ్రీ శ్రీ సద్గురు దయానందగిరి స్వామి వారి మాతృమూర్తి కీ:శే: కల్లెం భూదేవమ్మ ఆరాధన( వర్ధంతిని) పురస్కరించుకొని బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గల ఆశ్రమంలో గురువారం దయానంద స్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వగురువారం చేయటం జరిగింది. అనంతరం హెూమము నిర్వహించరు హనుమాన్ దీక్ష పరుల శ్రీరామ నామంతో చేసిన భజనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు అన్నాడి రామిరెడ్డి దంపతులు, ఎంపీటీసీ కొమిరె మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి, సురుకుంటి సతీష్ రెడ్డి, అన్నాడి తిరుపతిరెడ్డి, పూజారి రామాచారి, భద్రయ్య, కాచం వెంకటేశం, బద్దం శ్రీనివాస్ రెడ్డి , పలువురు హనుమాన్ దీక్ష దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బెజ్జంకి, కోహెడ మండలాల్లో శుక్రవారం కరెంట్ కోత

## - ఉదయం 7 నుండి 10 వరకు బంద్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** శనిగరం సబ్ స్టేషన్ 132 / 33 కెవి లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపి వేయయబడును అని, విద్యుత్ శాఖ ఏడిఈ మాణిక్యాలు ఒక ప్రకటనలో తెలిపారు. బెజ్జంకి మండలంలోని బెజ్జంకి, బేగంపేట, కల్లేపల్లి, రేగులపల్లి, గుగ్గిళ్ళ, తోటపల్లి, వడ్లూరు, దాచారం, గూడెం, కోహెడ మండలంలోని కోహెడ, సముద్రాల, శనిగరం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా వుండదని తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు, విద్యుత్ వినియోదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.



# గెస్ట్ టీచర్ల భర్తీకి దరఖాస్తుల చేసుకోవాలి

## - నేరెళ్ల గురుకుల ప్రిన్సిపాల్ రాధ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తంగళ్లపల్లి:** గురుకుల పాఠశాల మరియు కళాశాలల్లోని విద్యార్థునిలకు పాఠాలు భోదించేందుకు టీచింగ్ స్టాఫ్ కొరకై ధరఖాస్తులు చేసుకోవాలని నేరెళ్ళ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ రాధ ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాల స్థాయిలో అయితే గణితం, భౌతిక, రసాయన, జంతు, వృక్ష శాస్త్రాలు,పాఠశాల స్థాయిలో అయితే తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘీక శాస్త్రం విషయాలను బోధించేందుకు ఆసక్తి గల అర్హులైనవారికి జూన్ 2వ తారీఖు ఉదయం నుండి పాఠశాలలో డెమోలు తీసుకుంటామన్నారు. పాఠశాలకు చేరుకునేవారు సంబంధిత సర్టిఫికెట్లు తీసుకునిరావాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా ఎంపికైన వారు 2024-25 విద్యా సంవత్సరం మొత్తం విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి ఉంటుందని ప్రకటన ద్వారా తెలిపారు.

# బిల్లులు రాక సరుకులు నిలిపివేస్తున్న కాంట్రాక్టర్లు

హైదరాబాద్ : గత 10 నెలలుగా బిసి హాస్టల్స్ మెస్ బిల్లులు చెల్లించక పోవడంతో హాస్టళ్ళకు సప్లయ్ చేసే నిత్యవసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, పప్పులు, చికెన్, గుడ్డు ఇతర ఆహార దినిసుల సరఫరాను వ్యాపారస్తులు ఆపివేస్తున్నారని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్రంలో హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో 700 బిసి,1500 ఎస్సి, ఎస్టి హాస్టళ్ళలలో 8లక్షల మంది విద్యార్థుల మెస్ చార్జీల బిల్లులు 10 నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. హాస్టల్స్ అద్దె భవనాల బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదని తెలిపారు. దీని వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని హాస్టళ్ళ బకాయిలు చెల్లించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే బడ్జెటు విడుదల చేయాలని పలుమార్లు ఉపముఖ్యమంత్రి, బిసి సంక్షేమ శాఖ మంత్రి, సంబంధిత అధికారులతో కృష్ణయ్య నేతృత్వంలో బిసి నేతలు ఫణికాంత్, రఘుపతి, సందీప్, విజయ్ కుమార్ తదితరులు పలుసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు.. కూరగాయలు, మాసం, గుడ్ల




బిల్లులు, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 10 నెలలుగా చెల్లించని కారణంగా హాస్టళ్లకు వీటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు సరఫరా బందు చేస్తామని అంటున్నారని, దీనివల్ల హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మొత్తం బిసి కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లో ఉన్నాయని, గత రెండు సంత్సరాలుగా అద్దె చెల్లించడం లేదని తెలిపారు. వీపరీత జాప్యం వల్ల అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారని, వెంటనే అద్దె భవనాల బిల్లులు విడుదల చేయాలని కృష్ణయ్య కోరారు. హాస్టళ్ళ పది నెలల కరెంట్ బిల్లుల బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని, 295 బిసి కాలేజీ హాస్టళ్లకు, 321 బిసి గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు. ఆర్థిక శాఖ్ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్లను, సచివాలయాన్ని దిగ్బందం చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.

# విత్తనమేలను సద్వినియోగం చేసుకోండి

## - మండల వ్యవసాయ అధికారి సంతోష్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం సిద్దిపేట రూరల్ మరియు తోర్నాల మండలంలో శుక్రవారం జరిగే మేళాను బెజ్జంకి మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బెజ్జంకి మండల వ్యవసాయ అధికారి సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వరి పరిశోధనా స్థానంలో వరి , కంది విత్తనాలు నేరుగా పొందవచ్చునని తెలిపారు. దూర ప్రాంత రైతులు రివాల్వింగ్ ఫండ్ సీడ్ ప్రొడక్షన్ ఎట్ ఏఆర్ఎస్ తోర్నాల అకౌంట్ పేరు మీద , అకౌంట్ నెంబర్ 052410100 34563 ఐఎఫ్ఎస్సి కోడ్ %ఖదీ×చీ%0805246 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట పేరుమీద డబ్బులు జమ చేస్తే ట్రాన్స్ఫోర్ట్ ద్వారా విత్తనాలు సరఫరా చేయగలరని స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కొరకు 98498 2270 , 73373 99466, 95426 66355 , 95505 73344, 99892 64126 , 94948 77170 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని తెలిపారు . వరి దొడ్డు రకం KNM 18 వానాకాలం మరియు యాసంకికి అనుకూలమని NTU 1010 కన్నా గింజలు రాలే లక్షణం తక్కువగా ఉంటుందని, పంట కాలం 120 రోజుల నుండి 125 రోజులకు వస్తుందని, ఎకరాకు 28 నుండి 32 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందన్నారు. 25 కిలోల బస్తా ఒక 1,100 రూపాయలని తెలిపారు. JGL 25423 వానాకాలం పంటకు అనుకూలమని, పంట కాలం 120 రోజుల వరకు వస్తుందని దిగుబడి ఎకరాకు 30 నుండి 35 క్వింటాళ్ల వరకు ఉంటుందని, ఆరుతడి మరియు నేరుగా వెదజల్లే పద్ధతులకు అనుకూలంగా ఉంటుందన్నారు. సుడిదోమ తడి మరియు చౌడు భూములను తట్టుకోగలదన్నారు. 20కిలోల బస్తా 960 రూపాయలని తెలిపినారు. వరి KNM 1638 కూనారం సన్న రకం వానాకాలం, యాసంగి పంటలకు అనుకూలమని, 120 నుండి 135 రోజులలో పంట వస్తున్నదని, ఎకరాకు 28 క్వింటాల నుండి 32 క్వింటాళ్ల వరకు రాగలదన్నారు. గింజ నాణ్యత బాగుంటుందని, అన్నం పొడిపొడిగా ఉంటుందని తెలిపారు. తట్టుకోగలదు అన్నారు వరంగల్ సిద్ది 44 రకం వానాకాలానికి అనుకూలమని వంట కాలం 145 రోజులు మాత్రమేనని ఎకరాకు 20 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి రాగలరని అన్నం పొడిగా వుంటుందని, ఉల్లి కొడును తట్టుకోగలదన్నారు . 20 కిలోల బస్తా 960 రూపాయలు వుంటుంది




అని తెలిపారు. %ఔ+తా% సిద్ధి 44 సన్న రకం వరి వానాకాలం, యాసంగి లకు అనుకూలమని పంట కాలం 125 నుండి 135 రోజుల వరకు, 24 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది అన్నారు. అన్నం నాణ్యత బాగుంటుందని అగ్గి తెగులు, మొగి పురుగును తట్టుకుంటుందన్నారు. 20 కిలోల బస్తా 960 రూపాయలు అని తెలిపారు. కంది వరంగల్ 97 రకం వానాకాలానికి అనుకూలమని, 150 నుండి 160 రోజుల వరకు పంట చేతికి వస్తుందని, ఎకరాకు ఆరు నుండి ఏడు క్వింటాళ్ల వరకు దిగుబడి రాగలదన్నారు. పత్తిలో అంతర పంటగా సాగు చేయుటకు అనుకూలమని గింజలు ఎరుపు రంగులో ఉండి మద్యస్థ లావుగా ఉంటాయన్నారు. మూడు కిలోల బస్తా 150 రూపాయలు అని తెలిపారు.

# కరీంనగర్, పొలాస పరిశోధన స్థానాల్లో విత్తన మేళా

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** కరీంనగర్, జగిత్యాల జిల్లా పోలాస వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో శుక్రవారం విత్తన మేళా నిర్వహించనున్నట్లు గాలిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించిన వరి,కంది,పెసర,మొక్కజొన్న,నువ్వుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అవసరమున్న రైతులు మేళా కు వెళ్లి విత్తనాలు కొనుగోలు చేయవచ్చని ఏ ఈవో తెలిపారు.ఇక్కడి విత్తనాలు మహారాష్ట్ర,కర్ణాటక ప్రభుత్వాలతో పాటు పలు ప్రైవేటు కంపెనీలు ఈ వంగడాలను కొనుగోలు చేస్తున్నాయని అన్నారు,కరీంనగర్ పరిశోధన స్థానంలో మొక్కజొన్నలు కె ఎన్ ఎం హెచ్ 4010131, 4010141 రకాలు 4కిలోల బ్యాగ్ కు 900 రూపాయలు, పెసరలో డబ్ల్యూ జి జి 42 రకానిక్ 6కిలోల బ్యాగుకు 840 రూపాయలు,కంది డబ్ల్యూ ఆర్ జి 255 రకానికి 4కిలోలకు 600 రూపాయలు,నువ్వులు జీ సి ఎస్ 1020 రకానికి 3 కిలోలకు 690 రూపాయల ధర నిర్ణయించినట్లు కావున విత్తనాలు అవసరమున్న రైతులు ఆయా పరిశోధన కేంద్రాల్లో ఖరీదు చేయవచ్చని ఏ ఈ వో పేర్కొన్నారు

# క్రీడాకారులకు పండ్ల పంపిణీ

## - ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ వారికి అభినందనలు

## - యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడాకారులకు పండ్లను అందజేసిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రికెట్, కబడ్డీ లాంటి ఆటలు నేర్పిస్తున్న స్పోర్ట్స్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు.క్రీడల ద్వారా శారీరక ,మానసిక దృఢత్వం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్,నిర్వహకులు శివరాం,కీసరి బాబు, మామిడి శ్రీను,మోజెష్, జనార్ధన్, వెంకటేష్, నవీన్, నిఖిల్, ముకేశ్,క్రిడాకారులు పాల్గొన్నారు.

# బుద్ధ విహార్ ఏర్పాటు కొరకు స్థలాన్ని కేటాయించాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** బెజ్జంకి లో బుద్ధ విహార్ ఏర్పాటు కొరకు స్థలాన్ని కేటాయించాలని దళిత్ సమాజ్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు సురేష్ మహారాజ్ శుక్రవారం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భారతదేశ ఖ్యాతిని ప్రపంచంలో ఉన్నతంగా నిలిపిన మహానీయుడు బుద్ధుడు అని అన్నారు. ఎమ్మార్వో కార్యాలయం పక్కన, కస్తూర్బా పాఠశాల ముందు గల, నిరుపయోగంగా ఉన్న, రాతిబండ పక్కన విగ్రహ ఏర్పాటు కొరకు కేటాయించాలని ఆయన కోరారు. సురేష్ తో పాటు కర్రోల్ల బాబు, అంజి, కొమురయ్య ఉన్నారు.

